ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ :11.02.2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో బలమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
2. గనుల మంత్రిత్వ శాఖ రేపు న్యూఢిల్లీలో లైసెన్స్ బ్లాకుల 2వ విడత వేలాన్ని ప్రారంభించనుంది.
3. లోక్‌సభలో - నిరాధారమైన ఆరోపణలు చేసి సభను తప్పుదారి పట్టించినందుకు – ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై - సభ హక్కుల ఉల్లంఘన నోటీసును ప్రవేశపెడతామని - కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.
4. అరుణాచల్ ప్రదేశ్‌లో ఈ నెల 14 వరకు హిమపాతం కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------------

**REV. EVE. LS-UNION BUDGET**

దేశంలో బలమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. MSME లపై ప్రత్యేక దృష్టి సారించి, శ్రమతో కూడిన రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ సాయంత్రం లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి..

**S/B – NIRMALA SITHARAMAN**

అంతకుముందు చర్చలో పాల్గొన్న LJP (R) సభ్యుడు అరుణ్ భారతి కేంద్ర బడ్జెట్‌ను - దేశాభివృద్ధి బడ్జెట్‌గా అభివర్ణించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ MSME రంగాన్ని బలోపేతం చేస్తుందని, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు.

**NSD**

-----------------------

**MINES - EXPLORATION LICENCE**

గనుల మంత్రిత్వ శాఖ రేపు న్యూఢిల్లీలో లైసెన్స్ బ్లాకుల 2వ విడత వేలాన్ని ప్రారంభించనుంది. ఖనిజ అన్వేషణ, భద్రతను పటిష్టపరచడం ముఖ్యంగా కీలక ఖనిజాలను వేలం వేయడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రిత్వ శాఖ తెలిపింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు ఇతర కీలక భాగస్వామ్య ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI) నెక్స్ట్ జనరేషన్ డిజిటల్ పోర్టల్‌ను కూడా మంత్రిత్వ శాఖ ఆవిష్కరిస్తుంది. ఈ సంవత్సరం మార్చిలో గోవాలో మొదటి విడత వేలం విజయవంతంగా అమలు చేసిన తర్వాత 2వ విడత వేలాన్ని ప్రారంభిస్తున్నారు. మొదటి విడతలో అరుదైన భూమి మూలకాలు, జింక్, డైమండ్, రాగి, ప్లాటినం గ్రూప్ ఖనిజాలతో సహా 13 లైసెన్స్ బ్లాకులను వేలం వేసింది.

**NSD**

-----------------------

**RAHUL GANDHI**

లోకసభలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు, ఇటీవలి వాణిజ్య ఒప్పందం విషయంలో భారత్ - అమెరికా ఒత్తిడికి లొంగిపోయిందని ఆరోపించారు. ఈ ఒప్పందం అమెరికాకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందని, భారతదేశానికి ఎటువంటి స్పష్టమైన ప్రయోజనాలను అందించలేదని ఆయన పేర్కొన్నారు. సమకాలీన ప్రపంచ సవాళ్లను లేదా శ్రామిక శక్తిపై కృత్రిమ మేధస్సు ప్రభావాన్ని పరిష్కరించడంలో సమర్పించిన బడ్జెట్ విఫలమైందని రాహుల్ గాంధీ వాదించారు.

**S/B – RAHUL GANDHI**

**NSD**

-----------------------

**RIJIJU-RAHUL GANDHI**

బడ్జెట్ పై చర్చ సందర్భంగా లోక్‌సభలో - నిరాధారమైన ఆరోపణలు చేసి సభను తప్పుదారి పట్టించినందుకు - రాహుల్ గాంధీపై ప్రభుత్వం సభ హక్కుల ఉల్లంఘన నోటీసును ప్రవేశపెడతుందని - కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ కూడా తప్పుడు ఆరోపణలు చేశారని కిరణ్ రిజిజు అన్నారు. ఉభయ సభల కార్యకలాపాలకు సంబంధించి చాలా స్పష్టమైన నియమాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మంత్రి హర్దీప్ సింగ్ పూరిపై కూడా ఆరోపణలు చేయడాన్ని మంత్రి విమర్శించారు. ఇది తీవ్రమైన హక్కుల ఉల్లంఘన అని, ప్రభుత్వం స్పీకర్ ద్వారా అవసరమైన నోటీసును అందజేస్తుందని ఆయన అన్నారు.

**S/B - KIREN RIJIJU**

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం గురించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ స్పందిస్తూ... రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని నిర్ణయాలు తీసుకున్నామని, వారి ప్రయోజనాలకు భద్రత కల్పిస్తున్నామని హామీ ఇచ్చారు.

**NSD**

**-----------------------**

**BJP-HARDEEP PURI**

ఎప్‌స్టీన్ ఫైళ్లకు సంబంధించి - పార్లమెంటులో తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని - బిజెపి ఈరోజు తీవ్రంగా విమర్శించింది. న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి... రాహుల్ గాంధీకి నిరాధారమైన ఆరోపణలు చేయడం అలవాటు అని పేర్కొన్నారు.

**NSD**

**-----------------------**

**SHIVRAJ- BUDGET**

కేంద్ర బడ్జెట్ 2026–27ను చారిత్రాత్మకమైనదిగా, భవిష్యత్ దృష్టితో రూపొందించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రైతు సంక్షేమ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు అభివర్ణించారు. ఇది దేశానికే కాకుండా ఈశాన్య ప్రాంతానికి కూడా కీలకమైన మార్పులను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈరోజు గువాహటిలో మీడియాతో మాట్లాడిన ఆయన, అసోం మొత్తం ఈశాన్య ప్రాంతాన్ని చోదక శక్తిగా మార్చే లక్ష్యంతో ఈ కేంద్ర బడ్జెట్‌లో రికార్డు స్థాయి ఆర్థిక కేటాయింపులు చేసినట్లు తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసోం ఇతర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, అసోంలో కీలక అరుదైన భూ ఖనిజాల కోసం ప్రత్యేక కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు.

**NSD**

**-----------------------**

**MACRON VISIT**

ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రోన్ ఈ నెల 17 నుంచి మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు రానున్నారు. ఈ నెల 19న న్యూఢిల్లీలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన సందర్భంగా హోరైజన్ 2047 రోడ్‌మ్యాప్‌లో పేర్కొన్న విధంగా ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృత రంగాల్లో బలోపేతం చేసే అంశాలపై ఇరువురు నేతలు చర్చిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**-----------------------**

**AYUSH – MoU**

ఆయుష్ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (AIIA) న్యూఢిల్లీలో జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (GIC)తో సాధారణ ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేసింది. ఆయుర్వేదాన్ని ప్రధాన ఆరోగ్య బీమా వ్యవస్థతో అనుసంధానం చేసే దిశగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**-----------------------**

**JAISHANKAR-BRICS SHERPAS**

విదేశాంగ మంత్రి డా. ఎస్. జైశంకర్ నిన్న బ్రిక్స్ 2026 షెర్పాలు, దేశ ప్రతినిధులతో సంభాషించారు. బ్రిక్స్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని అంతర్జాతీయ సహకారం, సంప్రదింపులు సమన్వయానికి వేదికగా నిలిచిందని డా. జైశంకర్ పేర్కొన్నారు. ప్రజలు కేంద్ర బిందువుగా అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నదని ఆయన అన్నారు.

**NSD**

**-----------------------**

**DAY- IMD**

అరుణాచల్ ప్రదేశ్‌లో ఈ నెల 14 వరకు హిమపాతం కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. లక్షద్వీప్‌లో ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కొంకణ్, గోవా, కర్ణాటకలో రానున్న 5 రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుండి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరిగే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**-----------------------**

**ICC T20 WORLD CUP**

ఐసీసీ T20 ప్రపంచ కప్  లో భాగంగా కొలంబోలో జరుగుతున్న గ్రూప్ 'B' మ్యాచ్‌లో ఆస్ట్రేలియా - ఐర్లాండ్‌కు 183 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన గ్రూప్ D మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా రెండో సూపర్ ఓవర్ లో ఆఫ్ఘనిస్తాన్‌ను ఓడించింది. ముంబైలో జరుగుతున్న గ్రూప్ C మ్యాచ్‌లో ఇంగ్లాండ్ - వెస్టిండీస్‌తో తలపడుతోంది.

**NSD**

**-----------------------**

**SANJIO::RZ** **EPP**

**11.02.2026**

**FUR. REV. EVE. LS-UNION BUDGET**